క్లుప్తంగా

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

కాశీబుగ్గ: పలాస డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సంలో చేరేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మ్యాథ్స్, స్టాటస్టిక్స్, జువాలజీ, ఆక్వాకల్చర్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్, హిస్టరీ, పొలిటికల్‌సైన్స్, ఎకనామిక్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైన కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్నట్టు చెప్పారు.

సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేయండి

వజ్రపుకొత్తూరు రూరల్: టెక్కలిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు కోరారు. బుధవారం జరగనున్న కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు, అభిమానులు తరలి రావాలన్నారు.

కొబ్బరి చెట్లకు నిప్పు



కాలిపోయిన కొబ్బరి చెట్లు

వజ్రపుకొత్తూరు: పాతటెక్కలిలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రైతులు వేములవాడ మాధవరావు, గొరిబంద అప్పన్నలకు చెందిన కొబ్బరి చెట్లు దగ్ధమైయ్యాయి. పొలం గట్లపై పెంచుతున్న 20 మొక్కలకు గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫలసాయం వచ్చే సమయంలో చెట్లు కాలిపోవడంతో నష్టపోయామన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధిత రైతులు చెప్పారు.

పోలీసుల మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న జీఆర్పీ సిబ్బంది

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ ఆవరణలో సోమవారం ఉదయం పోలీసు సిబ్బంది సేవా కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ప్రయాణికులకు మజ్జిగను పంపిణీ చేశారు. జీఆర్పీ సిబ్బందికి అనుసంధానంగా ఎన్‌జీవో సేవా ఫౌండేషన్, విద్యా ఫౌడేషన్ వారు సహకరించారు. ఆర్‌పీఎఫ్ ఎస్ఐ మలయాద్రి పాల్గొన్నారు.

అమలపాడులో వైద్యశిబిరం



ఓపీ నమోదు చేస్తున్న వైద్య సిబ్బంది

వజ్రపుకొత్తూరు: అమలపాడులో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి డాక్టర్ కె.వాహిని ప్రియాంక, డాక్టర్ డి.వినయ్‌కుమార్‌లు 410 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. బీపీ, సుగర్, హిమోగ్లోబిన్, ఇతర రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి రోగలకు ఉచితంగా మందులు అందజేశారు. ఐదుగురిని ప్రత్యేక వైద్యం కోసం వైద్యులు రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఈవో ఎస్.సన్యాశిరాజు, ఎల్‌టీ పి.ప్రసాదరావు, హెచ్ఈ డి.మంగమ్మ, హెచ్‌వీ బి.తేజ్యం, ఏఎన్ఎంలు ఎం.వెంకటేశ్వరమ్మ, టి.గౌరి, ఊర్వశి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని చినవంక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహించిన పూర్వ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులను పాఠశాల సిబ్బంది సత్కరించి గౌరవించారు. తంగుడు ఉమా, కామేశ్వరరావు సహకారంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతిదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శలతో అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మారావు, వేణు, మైటీ సేవా సంస్థ అధ్యక్షుడు కె.రాకేష్, విగ్రహ దాతలు, తల్లిదండ్రులు ఉన్నారు.

ఆచూకీ లేని హైదరాబాద్ వాసి

టెక్కలి రూరల్: లింగాలవలస సమీపంలోని గ్రానైట్ క్వారీని చూసేందుకు వచ్చి అదృశ్యమైన హైదరాబాద్ గచ్చిబౌలికి చెందిన వ్యాపారి కాలే సుబోజి ఆచూకీ ఇప్పటికీ లభ్యం కాలేదు. ఈ నెల 20వ తేదీన క్వారీ చూసేందుకు వచ్చి అదృశ్యమయ్యారు. పోలీసులకు ఫిర్యాదు అందడంతో గ్రామస్తులు, పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నప్పటికీ ఫలితం లేదు.

సీఎం జగన్‌తోనే జనరంజక పాలన



కవిటి: కరాపాడులో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న పిరియా విజయ

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో జనరంజక పాలన అందించారని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడుగుర్రాలుగా ఉద్యోగ విప్లవాలతో శభాష్ అనిపించుకున్న జనరంజకపాలనకు జగన్ బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారన్నారు. మండలంలోని శిలగాం, కరాపాడు పంచాయతీ గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం చేపట్టారు. ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేసిన సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే తనను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. శిలగాం, కరాపాడు గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. గత ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా గమనించి ఓటు వేయాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, యూత్ కన్వీనర్ ఎన్ని అశోక్, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు ఎన్.బాబూరావు, వై.నీలయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు దేవరాజ్ సాహు, కారపాడు సర్పంచ్ మురపల లచ్చయ్య, శిలగాం సర్పంచ్ కడియాల హేమలత, పిన్నింటి తిలక్, ఉప్పాడ పద్మనాభం, కరగన వల్లభరావు, నేతాజీ, పి.ఆనందరావు, పి.సత్యన్నారాయణ, నర్తు అశోక్, నర్తు నారాయణరావు ఉన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి



కంచిలి: బొనమాళి గ్రామంలో ప్రచారం చేస్తున్న మండల నాయకులు

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పూర్తిస్థాయి అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి అన్నారు. బొగా బెణి పంచాయ తీ పరిధిలోని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారాన్ని మంగళవారం చేపట్టారు. టీడీపీ నాయకులు ఇస్తున్న హామీలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక సర్పంచ్ గణప సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు కొల్లి ఈశ్వరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, దుర్గాసి ధర్మారావు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



కోటబొమ్మాళి: మణినాగేశ్వరపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రచార పర్వం

కోటబొమ్మాళి: మంచిచేసిన ప్రభుత్వానికి మద్దతు పలికి మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నిక ల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యే గా దువ్వాడ శ్రీనివాస్‌లను ఓటువేసి గెలిపించాలని నాయకులు కోరారు. పట్టుపురం సర్పంచ్ మెట్ట సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు చెంచులు తది తరులు పట్టుపురం పంచాయతీలోని మణినాగేశ్వరపురం, కొండపేట, కూర్మనాథపురం గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని అభ్యర్థించారు.

విజయకు ఘనస్వాగతం



ఇచ్ఛాపురం: పిరియా విజయకు హారతి ఇస్తున్న అవ్వ

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని ఏడో వార్డు పరిధిలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రజలు హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్లు పిలక రాజలక్ష్మి, ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన డిల్లి, వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, బి.జగన్, నీలాపు లక్ష్మి, పార్టీ ముఖ్య నాయకులు పిలక సంతు, కాళ్ల సత్యం, లాబాల శంకర్, బర్ల లక్ష్మణరావు, నీలాద్రి, పిలక విజయ్ భాస్కర్, నీలాపు డిల్లి, రాంజీ, దక్కత లోకనాథం, బి.త్రినాథ్, చాట్ల తిరుపతి, గాంధీ, కిరణ్‌బెహర, ఎండీ షఫీ, మదన్, కాళ్ల దేవ, బోండాడ మహేష్, గుజ్జుతారకేష్, లోకేష్ పటాన కృష్ణ ఉన్నారు.

దువ్వాడ, పేరాడలను గెలిపించండి



టెక్కలి: సీతాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చింతాడ మంజు తదితరులు

టెక్కలి: మే 13వ తేదీన జరగనున్న ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించా లని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్య క్షురాలు చింతాడ మంజు కోరారు. సీతాపురం, తిర్లంగి పంచాయతీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. సర్పంచ్‌లు ఎస్.మౌనిజ, టి.మల్లమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు బి.దేవయాని, నాయకులు బి.ఉదయ్, టి.జగ్గారావు, ఎస్.కృష్ణారావు, బి.కర్మవీరు డు, బి.అప్పలసూరి, బి.రాజేష్, బి.బలుసాకు పాల్గొన్నారు.

విజయాన్ని అందించండి



నందిగాం: బడగాంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ చక్రవర్తి



నందిగాం: పెంటూరులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నందిగాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేసి విజయాన్ని అందించాలని మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి కోరారు. దేవుపురం, బడగాం, జడ్యాడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెంటూరులో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి



సోంపేట: బారువలో ప్రచారం చేస్తున్న నాయకులు

సోంపేట: మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ జి.శ్రీను కోరారు. బారువ మేజర్ పంచాయతీ పరిధిలో ఇంటింటా ప్రచారాన్ని చేశారు. స్థానిక సర్పంచ్ యర్ర రజిని, నాయకులు సత్యం, ధర్మారావు, శంకర్ ఉన్నారు.

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేద్దాం



ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో ప్రచారం చేస్తున్న పిరియా శృతి

ఇచ్ఛాపురం రూరల్: సంక్షేమానికి మారుపేరుగా నిలుస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమెల్యే అభ్యర్థి పిరియా విజయ కుమార్తె శృతి అన్నారు. కేశుపురం పంచాయతీలో తల్లి విజయ, ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, సర్పంచ్ గుజ్జు డిల్లీరావు, బెందాళం జయప్రకాశరావు, నీలాపు చంద్రయ్య, కొప్పల హేమంత్, బుడత ప్రకాశరావు ఉన్నారు.

గ్రామదేవతకు విజయ పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న విజయ

కంచిలి: డోలగోవిందపురం పంచాయతీ పరిధి రేఖాదేవిపురం గ్రామదేవత సంబర మహోత్సవాలు మూడు రోజులుగా జరుగుతున్నాయి. చివరి రోజైన మంగళవారం జరిగిన సంబరంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఘటాన్ని తలపై మోసుకొని అమ్మవారి ఊరేగింపులో కుమార్తె జాగృతి (శృతి)తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లద్దు కేశవపాత్రో, బర్రి బాబూరావు, పైల మోహనరావు ఉన్నారు.

ఇంగ్లిష్‌పై మక్కువ పెంచుకోవాలి



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై మక్కువ పెంచుకోవాలని ఈదుపురం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం తమ్మయ్య అన్నారు. ఆంగ్ల భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంగ్లిష్ ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించారు.

బహాడపల్లి విద్యార్థుల ప్రతిభ

కాశీబుగ్గ: ఉద్దాన ప్రాంతం మందస మండలం బహాడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తాచాటారు. 47 మంది పరీక్షకు హాజరవ్వగా 46 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 17 మంది 500 పైబడిన మార్కులు సాధించారు. వంకల సుస్మిత-585, సాలిన రాహుల్-575, కరగాన స్ఫూర్తి-561 మార్కులతో మొదటి మూడుస్థానాల్లో నిలిచారు.

కొనసాగుతున్న నవమి ఉత్సవాలు



కాంతారా ప్రదర్శన



వినాయకుడు, కుమారస్వామి విగ్రహాల ప్రదర్శన

కంచిలి: మండలంలోని కంచిలి, తలతంపర గ్రామాలలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తలతంపర గ్రామ వీధుల్లో వివిధ రకాల కళారూపాలను మంగళవారం ప్రదర్శించారు. వీటిని చుట్టుపక్కల గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు ఆసక్తితో తిలకించారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



మంత్రి అప్పలరాజు సమక్షంలో పార్టీలో చేరిన జిల్లుండ గ్రామస్తులు

కాశీబుగ్గ: మందస మండలం జిల్లుండ గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పలాసలోని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్వగృహంలో మంగళవారం చేరిక ప్రక్రియ జరిగింది. వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి మంత్రి ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు. మంత్రి అప్పలరాజు విజయానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు.

బహాడపల్లి నుంచి..

కాశీబుగ్గ: మందస మండలంలో టీడీపీ గట్టిదెబ్బ తగిలింది. బహాడపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు కోట జయరాం, కోట నవీన్‌తో పాటు పలు కుటుంబాలు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పలాసలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం మంగళవారం జరిగింది. పార్టీలో చేరిన వారికి మంత్రి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, సర్పంచ్ బొడ్డు ఉదయ్‌కుమార్, పంచాయతీ అధ్యక్షులు మామిడి తులసయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మామిడి కృష్ణారావు, సీనియర్ నాయకులు సార దూర్వాసులు, కోట సోమేష్, కోట పురుషోత్తం, సాలిన మాధవరావు, బతకల చిరంజీవి, ఇప్పిలి అప్పన్న, కొల్లి భాస్కరరావు, యువ నాయకులు డొక్కరి దిలీప్‌కుమార్‌యాదవ్, మామిడి మణి, అందాల చంటి, వంకల శంకర్, వంకల వెంకటేష్, మట్ట తారక్, కొత్తపల్లి జగదీష్, కోట పవన్, డొక్కరి ప్రవీణ్, డొక్కరి హరీష్ పాల్గొన్నారు.



కాశీబుగ్గ: పార్టీలో చేరిన బహాడపల్లి గ్రామస్తులను ఆహ్వానిస్తున్న మంత్రి అప్పలరాజు

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ ఏడో వార్డులోని జనసేన పార్టీకి చెందిన పది కుటుంబాలు ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పిరియా విజయ గెలుపునకు తమమంతు కృషిచేస్తామని పార్టీలో చేరిన వారు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు పిలక రాజలక్ష్మి, ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన డిల్లి, ఉప్పలవీది పెద్దలు బర్ల లక్ష్మయ్య, నీలాద్రి, కృష్ణ పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పిరియా విజయ

విద్యార్థులు ఇంటిబాట..



పాఠశాలలకు బుధవారం నుంచి వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఇన్నాళ్లు వివిధ వసతి గృహాల్లో ఉంటూ చదువుకున్న విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం నుంచే ఇంటి బాట పట్టారు. తల్లిదండ్రులు వసతి గృహాలకు చేరుకుని వారి పిల్లలను తీసుకొని వెళ్లారు. -టెక్కలి

ఆకట్టుకున్న ఆస్థాన దర్బార్

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని కోదండ రామాలయంలో జరుగుతున్న సీతారాముల కల్యాణోత్సవాలలో భాగంగా దేవదాయశాఖ, ఉపనిషన్మందిరం సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన శ్రీరామదర్బార్ ఆకట్టుకుంది. కవి పండితుల కవితా గానాలతో అలరించింది. సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులతో దర్బారును ఏర్పాటు చేశారు. ముందుగా నిష్టల నర్సింహమూర్తి రఘువీర గద్య గానంతో ప్రారంభించగా, మందుల మోహనరావు, మంగిపూడి శ్రీనివాసరావు, పులంఖడం శ్రీనివాసరావు, నిక్కు అప్పన్న, పైడి హరనాథరావు, సాయి ప్రసాద్, ఆర్.ప్రసాదరావు, వి.నాగేంద్ర, ఎస్.నారాయణమూర్తి, మండ శ్రీధర్, పి.శాంతమ్మ, పద్మావతి, జగదాంబ, సరస్వతి తదితరులు శ్రీరాముడిపై చక్కని పద్యాలు, గీతాలను ఆలపించారు. మందిరం ప్రతినిధులు పండిత సత్కారం చేశారు.

దేవీ ఆశ్రమంలో పౌర్ణమి పూజలు

ఎచ్చెర్ల: మండలంలోని కుంచాలకుర్మయ్యపేట దేవీ ఆశ్రమంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతి బాల భాస్కరశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు చేశారు. అమ్మవారిని చామంతులతో అలంకరించారు. అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి శ్రీచక్రాలు, మహామేరువువద్ద కుంకుమ పూజలు చేశారు.